# శ్రీ కొప్పుల హరీశ్వర్ రెడ్డి

శ్రీ హరీశ్వర్ రెడ్డి పదకొండవ శాసనసభ (1999-2003) డెప్యూటీ స్పీకర్‌గా 2001, డిసెంబరు 31న ఏకగ్రీవంగా ఎన్నికై 2003, నవంబరు 14 వరకు ఆ పదవిని నిర్వహించారు.

వీరు రంగారెడ్డి జిల్లా పరిగి గ్రామంలో 1947, మార్చి 18న జన్మించారు. హెచ్.ఎస్.సి. విద్యను పూర్తి చేసినారు.

శ్రీ హరీశ్వర్ రెడ్డి 1975వ సంవత్సరం నుండి 1980వ సంవత్సరం వరకు పరిగి గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. 1980-1985 సంవత్సరాల మధ్య కాలంలో పరిగి సమితి ఉపాధ్యక్షులుగా ఉన్నారు. 1985వ సంవత్సరములో జరిగిన ఎన్నికలలో మొదటిసారిగా రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు. వీరు 1986-1988 సంవత్సరాలలో అగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఉన్నారు. 1988-1989 సంవత్సరాలలో తిరుమల తిరుపతి దేవస్థానాల బోర్డు మెంబరుగా ఉన్నారు. వీరు 1989-1990 సంవత్సరాలలో శాసనసభ అనుగత చట్ట నిర్మాణ కమిటి అధ్యక్షులుగా పనిచేసారు.

శ్రీ హరీశ్వర్ రెడ్డి 1994, 1999, 2004 సంవత్సరములలో వరుసగా పరిగి నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. వీరు 1997 వ సంవత్సరం నుండి 2000 సంవత్సరం వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ అధ్యక్షులుగా పనిచేసారు. వీరు 1997-1999 సంవత్సరములలో సెక్రటేరియట్, హైకోర్టు భవనములకు రోడ్లు, భవనముల శాఖ చేపట్టిన పనులలో జరిగిన అవకతవకలకు సంబంధించి ఏర్పాటు చేసిన శాసనసభా కమిటి అధ్యక్షులుగా వ్యవహరించారు.

వీరు శాసనసభ ప్యానెల్ ఛైర్మన్‌గా, వివిధ కమిటీలలో సభ్యునిగా ఉన్నారు. వీరు 2002-2003 సంవత్సరములలో డెప్యూటీ స్పీకర్ హోదాలో అర్జీల, విశేషాధికారాల కమిటీల అధ్యక్షులుగా ఉన్నారు.